క్లుప్తంగా

నేటి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు

మఠంపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని యాతవాకిళ్లలో విన్నర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 15 వరకు ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్ 6300958700, 8186822872 నంబర్‌లను సంప్రదించాలన్నారు. సమావేశంలో వంటిపులి శ్రీను, ప్రభాకర్, కీసరి వెంకన్న, గడ్డం వీరయ్య, సైదయ్య, వెంకటరెడ్డి, అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కూడారై ఉత్సవం



కూడారై ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని రామాలయంలో కూడారై ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 గంగాలాల్లో పాయసం నింపి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు సుదర్శనం శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో అధికారుల విచారణ

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం అంగన్‌వాడీ సెంటర్– 1 నిర్వాహకురాలు అల్వాల నాగేంద్రమ్మ తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వం నుంచి అద్దెలు తీసుకుంటుందని గ్రామానికి చెందిన మేకపోతుల సత్యనారాయణ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాత, సూపర్‌వైజర్‌లు గురువారం విచారణ చేపట్టారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2024– 25 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 10 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.రమేష్ తెలిపారు. ఈనెల 12 నుంచి 22వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తపాలా ఉప కార్యాలయంలో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతారాంరెడ్డి, తపాలా శాఖ సబ్ డివిజన్ అధికారి సందీప్, చందులాల్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం పాఠశాలలో అతనిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయురాలు ఇందిరను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గరిడేపల్లి : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కీతవారిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర మంత్రి సీతక్క చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ఇందిరను ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు కేవీ సత్యనారాయణలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చాంద్‌మియా, ఎస్టీయూ అధ్యక్షుడు సత్తూరి భిక్షం, ఉమ, నాగరాజు, అంజయ్య, వీరస్వామి, సక్రునాయక్, రమేష్, నర్సిరెడ్డి, రఫీ, సంధ్య, మంగమ్మ, రాజ్యలక్ష్మి, చంద్రకళ, నాగలక్ష్మి, మైథిలీ, జ్యోతి, సుజాత, నాగమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. భోగిమంటలు వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



మునగాల : సాయిగాయిత్రి పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కోదాడఅర్బన్ : న్యూవిజన్ పాఠశాలలో..



కోదాడరూరల్ : దోరకుంటలో..



నడిగూడెం : శ్రీసాయి పబ్లిక్ స్కూల్లో..



నడిగూడెం : సిరిపురం ప్రాథమిక పాఠశాలలో..



నేరేడుచర్లలోని అంజలి స్కూల్లో..



గరిడేపల్లి : పరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో..



మేళ్లచెరువు : హేమ్లాతండాలోని పాఠశాలలో..



హుజూర్‌నగర్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కోదాడ వాసవీ క్లబ్‌కు ఉత్తమ సేవా అవార్డు

కోదాడఅర్బన్: కోదాడ వాసవీ క్లబ్ 2023 సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలకుగాను ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ వారు ఉత్తమ సేవా అవార్డు ప్రకటించింది. ఈ అవార్డును గురువారం కోదాడలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఐపీసీ చల్లా విజయ్‌శేఖర్, రీజియన్ చైర్మన్ జగని ప్రసాద్, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్యలు.. వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ రీజియన్ నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎన్నో అవార్డులు తమ క్లబ్‌కు వచ్చాయని తెలిపారు. తనకు సహకరించిన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐసీసీ చల్లా విజయ్‌శేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



అవార్డును అందుకుంటున్న ప్రతినిధులు

అర్హులైన గీతకార్మికులందరికీ లైసెన్సులు



గీత కార్మికులకు దరఖాస్తు పత్రాలు అందజేస్తున్న కెఎల్‌ఎన్ ప్రసాద్

మునగాల : జిల్లా వ్యాప్తంగా అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషిచేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కెఎల్ఎన్.ప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని రేపాలలో 45 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్సుల కోసం దరఖాస్తు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల సహకారంతో గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు గండు శ్రీను, గండు సత్యనారాయణ, గండు జితేందర్, గండు ఉపేందర్, గండు వీరబాబు, రామస్వామిగౌడ్ పాల్గొన్నారు.

వీధుల్లో మురుగు పారకుండా చర్యలు

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు : మండలంలోని కొమ్ము బండతండా గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో ఈ నెల 6వ తేదీన 'గ్రామ పంచాయతీ ఎదుటే.. పారిశుద్ధ్యం అస్తవ్యస్తం అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు, పాలక వర్గ సభ్యులు స్పందించారు. గ్రామంలో వీధుల్లో మురుగు నీరు పారకుండా చర్యలు తీసుకున్నారు. వీధులను శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా చూస్తామని గ్రామ కార్యదర్శి ఆకాంక్ష తెలిపారు. కాగా, గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుకు పేపర్‌లో కథనం రాయడం పట్ల గ్రామస్తులు సాక్షికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మురుగునీరు వెళ్లేందుకు పైపులు ఏర్పాటు చేయించిన కార్యదర్శి ఆకాంక్ష

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు.. ఉపాధ్యాయులు, అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తేజోరాం, ఎస్ఎంసీ చైర్మన్ రమాదేవి, ఉపాధ్యాయులు మౌలానా, రామ్‌మోహన్, చందా శ్రీనివాస్‌రావు, కోటేశ్వరరావు, లింగయ్య, వెంకన్న, ఉపేందర్, కరుణ, శ్రీరామ్, కృష్ణ, అంకిరెడ్డి, రమాదేవిపాల్గొన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతలు పంపిణీ

చిలుకూరు : మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిర అక్షింతలను గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల కలశాల ఊరేగింపు

మఠంపల్లి : మండల కేంద్రంలో అయోధ్య శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ అక్షింతలను గురువారం గ్రామస్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, అర్చకులు శ్రీనివాసాచార్యులు, అప్పలాచార్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో అయోధ్య అక్షింతల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

నేడు మత్స్య సహకార సంఘం ఎన్నికలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ మత్స్య సహకార సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 285 మంది సభ్యులున్న ఈ సంఘంలో 9 మంది డైరెక్టర్‌లకు గాను 23 మంది బరిలో ఉన్నారు. ఈ 9 మంది డైరెక్టర్‌లలో మెజార్టీ డైరెక్టర్‌లను గెలుచుకున్న వారు చైర్మన్ పీఠాన్ని దక్కించుకోనున్నారు. అయితే ఏకగ్రీవం అవుతాయనుకున్న ఈ ఎన్నికలను గ్రామంలోని రెండు వర్గాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రసవత్తరంగా మారాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

యువతి అదృశ్యం



మహాలక్ష్మి

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. ఏఎస్‌ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసపురం గ్రామానికి చెందిన గోసుల లింగయ్య, అతడి భార్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బుధవారం లింగయ్య, అతడి భార్య కూలీ పనులకు వెళ్లగా.. వారి కుమార్తె మహాలక్ష్మి ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో గురువారం లింగయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏఎస్‌ఐ తెలిపారు.

14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి : అక్రమంగా నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు గురువారం పట్టుకొని సీజ్ చేశారు. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ చేశాడని నమ్మదగిన సమాచారం మేరకు అతని ఇంటిపై పోలీసులు దాడులు చేసి 14 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. కృష్ణమూర్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, జుబేర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీగోదాదేవికి పూజలు



అమ్మవారికి పూలు, పండ్లు ఒడి బియ్యం తీసుకువస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం శ్రీ గోదాదేవి అమ్మవారికి సారే (ఒడి బియ్యం) పోసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాతః కాలంలో శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తర పూజలు చేవారు. గోదాదేవిని పట్టు వస్త్రాలు, తులసి, పూలమాలతో అందంగా అలంకరించారు. మహా మండపంలో వేదికను ఏర్పాటు చేసి దానిపై అమ్మవారిని అధిష్ఠింపజేసి శ్రీ సూక్తం పారాయణాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. అనంతరం పసుపు, కుంకుమ, గాజులు, కాటుక, గంధం, పూలు, పండ్లు లాంటి పంచ ద్రవ్యాలను అమ్మవారికి సమర్పించి పసుపు బియ్యంతో ఒడి నింపారు. సాయంకాలం సహస్రఫల పుష్పార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, స్థానాచార్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడ : కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, దానిని సాధించడానికి పట్టువదలకుండా కృషి చేయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడంతో గురువారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె వారిని ప్రత్యేకంగా అభినందించారు. కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు ఆడపిల్లలకు కూడా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇప్పించాలని సూచించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, సీడీపీఓ పారిజాతలు.. ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కోదాడ వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను ఆమె నివాసంలో కలిసి అభినందించారు. కోదాడ వాసవీ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు 2023 ఉత్తమ క్లబ్‌గా గుర్తించారని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తెలపడంతో కార్యవర్గాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమాలలో సేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, విజయశేఖర్, పబ్బా గీత, గరిణె శ్రీధర్, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన 11 మంది వ్యవసాయ కూలీలు గ్రామ శివారులో గత మూడు రోజుల క్రితం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో గురువారం కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి వారిని పరామర్శించారు. ఏరియా ఆస్పత్రి సీఈఓతో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. గాయపడిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆమె వెంట ఎంపీపీ ఎలక బిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, పనస విజయ్, దొంగరి అప్పారావు, పనస శంకర్, తదితరులు ఉన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యానారాయణ

కోదాడరూరల్ : అర్హత కలిగిన పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని ఆర్డీఓ సూర్యానారాయణ సూచించారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదుపై డివిజన్‌లో తహసీల్దార్, ఎంపీడీఓ, కళాశాలల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా తయారీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఓటు హక్కు నమోదు కోరకు అన్ని మండల కార్యాలయాల్లో ఫామ్ 18ని సిద్ధం చేశామని తెలిపారు. కార్యక్రమంలో కోదాడ తహసీల్దార్ సాయాగౌడ్ ఆయా మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, కళాశాలల సిబ్బంది ఉన్నారు.

ఎంపీఓపై చర్య తీసుకోవాలని వినతి

మునగాల : మునగాల మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) ఎస్.భూపాల్‌రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని, విచారణ చేపట్టి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు సర్పంచ్‌లు కోరారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రియాంకకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మునగాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లుగా మండలంలో ఎంపీఓగా ఉన్న భూపాల్‌రెడ్డి నాటి నుంచి ఆయా గ్రామాలలో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపులకు సంబంధించి కమీషన్ ఇవ్వాలని, లేనియెడల బిల్లులు మంజూరు చేయకుండా పెండింగ్ పెడుతున్నాడని ఆరోపించారు. కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాతీలకు సంబంధించిన పనుల తీర్మాణాల విషయంలో సైతం ఎంపీఓ జోక్యం చేసుకుంటూ తమ హక్కులను కాలరాస్తున్నాడని తెలిపారు. గత నెల 16న జిల్లా పంచాయతీ అధికారికి ఎంపీఓ అవినీతిపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని వాపోయారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, గోపిరెడ్డి వెంకటరెడ్డి, కేసగాని వెంకటేశ్వర్లు, జె.సోములు, దేవరకొండ రమేష్, వి.లింగారెడ్డి, బోడ ప్రసాద్, లొడంగి సంజీవ, కామళ్ల బుచ్చమ్మ, పి.ఉపేందర్, ఉప సర్పంచ్ వెంకయ్య ఉన్నారు.

మిరప తోటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గరిడేపల్లి: మిరప తోటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ తెలిపారు. గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో మిరప తోటను పరిశీలించి మాట్లాడారు. మిరప తోటలో నల్ల తామర పురుగులు, ఎండు తెగులు లక్షణాలు గమనించినట్లు తెలిపారు. నల్ల తామర పురుగు నివారణకు ఎకరానికి 40–50 నీలిరంగు జిగురు అట్టాలను అమర్చుకోవాలన్నారు. ఎకరానికి ఒక సోలార్ దీపపు ఎరను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఒక లీటర్ వేప నూనెతో బవేరియా బసియానా లీటరు, మరియు వర్టి సీలియస్ లకాని ఒక లీటరు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆయన వెంట మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు గణేష్, భువన్, నోయల్, అక్షిత్, ప్రదీప్, సుజీత్, నితిన్, రుఫాస్, ఆదిత్య రైతులు తదితరులున్నారు.

బెల్ట్ షాపులు మూసివేస్తే రూ.లక్ష నజరానా

నేరేడుచర్ల: మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేస్తే గ్రామ అభివృద్ధికి రూ.లక్ష నజరానా అందజేస్తానని క్రాంతి నికేతన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్ తెలిపారు. గురువారం ఆయన గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. బెల్ట్ షాపుల వలన యువత తాగుడుకు బానిసలవుతున్నారని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పెంచికల్‌దిన్నె గ్రామంలో కూడా బెల్ట్ షాపులను ఎత్తివేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు, బెల్ట్ షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపుల ఎత్తివేతకు సహకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో శుక్రవారం నుంచి ఈనెల 15 వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ అభ్యుదయ కమిటీ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, కోలాటం, టగ్ ఆఫ్ వార్, ముగ్గులు, చెస్, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గడ్డివాము దగ్ధం

మఠంపల్లి : మండలంలోని పాతదొనబండతండాలో మాజీ సర్పంచ్ భూక్యా హనుమానాయక్‌కు చెందిన గడ్డివాము గురువారం దగ్ధమైంది. గ్రామ శివారులో ఉన్న గడ్డివాముకి మంటలు చెలరేగడంతో గమనించిన గ్రామస్తులు నీరు పోసి మంటలను ఆర్పారు. కాగా, కొందరు కావాలనే కుట్రతో తన గడ్డివాముకు నిప్పు పెట్టారని బాధితుడు ఆరోపించారు.

ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా రాము

హుజూర్‌నగర్ : పట్టణంలోని టౌన్ హాల్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ హుజూర్‌నగర్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఆర్.రామును ఎన్నుకుని నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పి.కాటమయ్య, చింతా బాబు, పి.లక్ష్మణ్, కె.శ్రావణ్, కె.రవి, వీరబాబు, ముక్కంటి, సైదులు, రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మిర్యాలగూడ నారాయణ కళాశాలల ఏజీఎం దొంతిరెడ్డి కరుణాకర్ రెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, పాఠశాల ఉపాధ్యాయులు నర్సకుమారి, సైదులు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, కళ్యాణి, భవాని, రవి, శ్రవంతి, కల్పన తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మునగాల మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన రాజవరపు నరేందర్ (35) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై మృతి చెందారు. దీంతో నడిగూడెంకు చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నరేందర్ కుటుంబసభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేకల వీరబాబు, సభ్యుడు షేక్.యాకూబ్, రెడ్డిమళ్ల వీరభద్రం, నర్సింహారావు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి వారోత్సవాలు



తెలుగు ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న రాష్ట్ర ఐక్య ఫెడరేషన్ సభ్యులు

చిలుకూరు : సంఘ సేవకురాలు సావిత్రీబాయి పూలే జయంతి వారోత్సవాలను గురువారం మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఐక్య ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతమ్మను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ సభ్యులు టీఏ జనార్దన్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బచ్చయ్య, నక్కా శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జేఎల్ఎంలకు న్యాయం జరిగేలా చూస్తా

హుజూర్‌నగర్ : విద్యుత్ జేఎల్ఎంలకు న్యాయం జరిగేలా చూస్తానని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు. విద్యుత్ శాఖలో నూతనంగా నియమితులైన పలువురు జేఎల్ఎంలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం హుజూర్‌నగర్‌లో నాగన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఎల్ఎంలు ఎం.సతీష్‌గౌడ్, తిరుపయ్య, శ్రీనివాసరాజు, గోపి, రాము పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యాగ్నిహోత్రి, మూలవిరాట్‌స్వామికి పంచామృతాభిషేకం జరిపించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర, కుంకుమార్చనలు గావించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు పాల్గొన్నారు.